# ప్రభుత్వ పెన్షనర్లకు నగదు రహిత వైద్యచికిత్సను అందజేయండి : దామోదర్‌రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు ఇహెచ్‌ఎస్ ద్వారా నగదు రహిత వైద్యచికిత్స అందజేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం (టిఎస్‌జిఆర్‌ఇఎ) అధ్యక్షుడు జి. దామోదర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఉద్యోగుల జి.దామోదార రెడ్డి, ఉద్యోగుల ప్రధాన కార్యదర్శి సి.చంద్రశేఖర్ తో కూడిన పప్రతినిధి బృందం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహకు వితనతిపత్రం అందజేశారు. పెన్షనర్లకు ఉచితంగా అన్ని రకాల వైద్య పరీక్షలను, అన్ని మందులను ఉచిత ఇవ్వాలని కోరారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
### నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 23 జులై, 2024 | పేజీలు : 7


## ప్రజావాణి అర్జీలను సత్వరమే
# పరిష్కరించాలి



### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధి కారులు సతవ్రమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించి వాటిని పరిశీలించిన అనంతరం సంబంధిత శాఖల అధికారులకు సిఫారస్సు చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజాపాలనకు సంబంధించిన గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలనికి సంబంధించిన దరఖాస్తులో మార్పులు చేర్పులును వెంటనే పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సిఇఓకు సూచించారు. మండలాల్లో ప్రత్యేక అధికారులు నిరంతరం హాస్టల్స్, రెసిడెన్సీయల్ స్కూల్, పిహెచ్‌సిలను పర్యవేక్షించాలన్నారు. మండల స్థాయిలో పరిసరాల పరిశుభ్రత పాటించేలా చూడాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతు రుణమాఫీని సంబంధిత శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు బదిలీలపై వెళ్లిన వారిని వెంటనే విడుదల చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 38, డిఆర్‌డిఓకు 12, వైద్యశాఖకు 8తో పాటు ఇతర శాఖలకు 22 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జెడ్‌పి సిఇఓ అప్పారావు, డిఆర్‌డిఓ మధుసూదన్ రాజు, డిఈఓ అశోక్, డిడబ్ల్యూఓ వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్, లత, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్యదర్శుల
# పని తీరుపై దృష్టి

### బాధ్యతాయుతంగా పని చేయాలి : ఎంఎల్‌ఎ రాజగోపాల్ రెడ్డి



**ప్రజాపక్షం /మునుగోడు :** మునుగోడు మండల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని లేకపోతే వాలంటరీగా వెళ్లిపోవాలని మునుగోడు మండల అధికా రులకు సూచించారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలో తన క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలంలోని గ్రామపంచాయతీ కార్యదర్శులు, ప్రత్యేక అధికారులతో గ్రామాలలో పారిశుద్ధ సమస్యల పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఎటు చూసినా చెత్త తో నిండి ఉంటుందని, మురుగునీరు నిలువ ఉండడం వల్ల దోమలు ఎక్కువై విష జ్వరాలు ప్రబాలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, గ్రామాలని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయతీ అధికారుల మీద ఉందని గుర్తు చేశారు. గ్రామాల్లో మొదట పారిశుద్ధ పనుల పైనదృష్టి పెట్టాలని కోరారు. రేపటినుండి గ్రామాల్లో పారిశుద్ధంపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, మన ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచుతామో గ్రామాలను కూడా అంతే పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పైన ఉందన్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల పనితీరుపై ఎప్పటికప్పుడు దృష్టిసారిస్తానని, బాధ్యతాయుతంగా పనిచేసే కార్యదర్శులకు తమ వంతుగా సహకరిస్తానని చెప్పారు. మునుగోడు నియోజకవర్గం ఆరోగ్య నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి, మునుగోడు ప్రత్యేక అధికారి మురళి, మునుగోడు ఎంపీడీవో పూజ, గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పరిష్కారం కాని సమస్యలపై
# ప్రత్యేక దృష్టి

### రాంరెడ్డి దామోదర్ రెడ్డి



# భువనగిరిలో దొంగల బీభత్సం

### సెల్‌ఫోన్ షాప్‌లో చోరీ
### 30 లక్షల సెల్‌ఫోన్స్ చోరీ



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి పట్టణంలో దుకాణాలు పెట్టు కొని జీవనం సాగిస్తున్న వ్యాపారులకు కంటి మీద కునుకు లేకుండా పోతుంది. మూసి ఉన్న దుకాణాలే టార్గెట్‌గా గుర్తు తెలియని దొంగల ముఠా రోజుకు ఒక షాపులో చోరీకి పాల్పడమే లక్ష్యంగా చేసుకొని షాపులను కొల్లగొడుతున్నారు. గత అయిదు రోజుల వ్యవధిలో భువనగిరి పట్టణంలో బంగారం షాపు, మొబైల్ షాపులలో చోరీకి పాల్పడి భారీగా ఆర్థిక నష్టం చేకూరుస్తున్నారు.

**మూసి ఉన్న దుకాణాలే లక్ష్యంగా...**

గత ఐదు రోజుల నుంచి భువనగిరి పట్టణంలో గుర్తు తెలియని దొంగల ముఠా మూసి ఉన్న దుకాణాలే లక్ష్యంగా చోరీలకు పాల్పడడానికి దిగినట్లు తెలుస్తోంది. గురువారం రాత్రి భువనగిరి పట్టణంలోని మూసి ఉన్న బంగారు షాపులో చోరీకి పాల్పడ్డారు. ఇందులో దాదాపు రూ.10.80 లక్షల విలువైన సొత్తు అపహారణకు గురైనట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో స్వర్ణకారుల బజారులోని ఒక బంగారం షాపులో ఏడుగురు వ్యక్తులు వచ్చి ఇనుప రాడ్లతో షెట్టర్ను ఎత్తి అందులోని విలువైన సొత్తును అపహరించుక పోయారు. ఆదివారం అర్ధరాత్రి సమయంలో సైతం బస్టాండ్‌కు దగ్గరలోని మొబైల్స్ షాపులో చోరీకి పాల్పడ్డారు. ఇందులో దాదాపు రూ.30 లక్షల మేర పలు కంపెనీల మొబైల్ ఫోన్స్ అపహారణకు గురైనట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాని పక్కనే ఉన్న మరో మొబైల్ షాపులో కూడ చోరీకి పాల్పడి పలు మొబైల్‌తో పాటు, కొంత మేర నగదును అపహరించుకోపోయినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

**బెంబెలెత్తుతున్న పట్టణ ప్రజలు**

భువనగిరి పట్టణ కేంద్రంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంతటి యథెచ్ఛగా దొంగతనాలకు పాల్పడుతుండడంతో పట్టణ ప్రజలు, వ్యాపారులు తీవ్రంగా బెంబెలెత్తుతున్నారు. పట్టణంలో ప్రతి చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన కూడ అవి పని చేస్తున్నాయా లేదా అనే అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు రాత్రి సమయంలో పెట్రోలింగ్‌ను మరింత పెంచి ఇటువంటి దొంగతనాలు తవు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు పోలీసులను కోరుతున్నారు.

# మహాధర్నాను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ఎస్‌సి వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 9న ఢిల్లీలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో తలపెట్టిన మహాధర్నాకు మాదిగలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని సంఘం జిల్లా ఇన్ చార్జీ పడిదల రవి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరికంటి అంబేద్కర్‌లు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం వద్ద ఛలో ఢిల్లీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో రాగానే వంద రోజుల్లో ఎస్‌సి ఎబిసిడి వర్గీకరణ చేస్తామని బిజెపి హామీ ఇచ్చిందన్నారు. మాదిగలకు ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం మాట తప్పకుండా నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా హామీకే పరిమితమైన విషయాన్ని గుర్తు చేశారు. మాదిగల ఓట్లతో అధికారంలో వచ్చిన మోడీ ప్రభుత్వం మాట తప్పితే మరో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఆగస్టు 9న జరిగే ఛలో ఢిల్లీ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య అధ్యక్షతన జరగనుందని మహాధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య, చింత సైదులు, నాగరాజు, మురళి, భరత్, రాజేష్, వినోద్, పవన్, మహేందర్, గౌతమ్, సాయి, వెంకటేష్ పాల్గొన్నారు.

## సలేంద్రచారికి పరామర్శ



**ప్రజాపక్షం/సూర్యాపేటరూరల్:** సూర్యాపేట జిల్లా జిల్లా సామిల్లర్స్ టింబర్ అసోసియేషన్ అధ్య క్షులు, బిఆర్ఎస్ నాయకులు తౌడోజు సలేంద్రచారి, ఉపేంద్రచారి, రవింద్రచారిల మాతృమూర్తి కనకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సోమవారం ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటు ంబ సభ్యులను పరామర్శించి ప్రఘాడ సానుభూతి తెలిపారు. బిఆర్స్ నాయకులు వై.వెంకటేశ్వర్లు, గండూరి ప్రకాష్, గోపగాని వెంకటనారాయణ, నిమ్మల శ్రీనివాస్ గౌడ్, ఉప్పల ఆనంద్, జీడి భిక్షం, నెమ్మాది భిక్షం, గుర్రం సత్యనారాయణరెడ్డి ఉన్నారు.

## విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి




**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సింహాద్రి డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కల్నల్ సంతోష్‌బాబు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం 10శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30శాతం బడ్జెట్ కేటాయించాలన్నారు. 1964లో ఏర్పాటు చేసిన కొఠారి కమిషన్ ప్రభుత్వ విద్యారంగ బలోపేతంకు నిధులు కేటాయించాలని సూచిస్తే నేటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయించడం సరైంది కాదన్నారు. తొమ్మిది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగానికి 6శాతం నిధులు కేటాయించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు సంధ్య, వర్షిని, శైలజ, మమత, శార్వాణి, మధు, వినయ్, నవీన్, మహేష్, పవన్, పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల కోసం సమాయత్తం కావాలి



**ప్రజాపక్షం/వేములపల్లి :** స్థానిక సంస్థల ఎన్నికల లో బిజెపిని బలోపేతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు అన్నారు. వేములపల్లి మండల అధ్యక్షులు చిర్ర సాంబమూర్తి యాదవ్ అధ్యక్షతన ఆపార్టీ కార్యాలయంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎడ్ల రమేష్ లు పాల్గొని మాట్లాడారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్నాయని, పార్టీ మరింత పటిష్టం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుపెదమాం వేంకన్న, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, శివ, భాగ్యమ్మ ,ప్రభాకర్, మహేష్ ,శ్రీరామోజు రవి,రమేష్ రెడ్డి, లక్ష్మీ, హరి కృష్ణ, తోట మధు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మునుగోడు:**చీకటిమామిడి మాజీ సర్పంచ్ తాటికొండ సైదులు సంతోషల కుమార్తె కుమారుల నూతన పట్టు వస్త్రలంకరణ సోమవారం మండల కేంద్రంలో పి ఆర్ ఆర్ ఫంక్షన్ లో జరిగిన కార్యక్రమానికి మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట డీసీసీబీ చేర్మెన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జీవనపల్లి సైదులు మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మాజీ జడ్పీటీసీ జాజుల అంజయ్య, జలా వెంకన్న యాదవ్, వట్టికోటి శేఖర్, పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, చెరుకుపల్లి వెంకన్న,పాల్వాయి జితేం దర్ రెడ్డి, మేకల ప్రామోద్ రెడ్డి, సాగర్ల లింగస్వామి, భాస్కర్, తదితరులున్నారు.



### చిన్నారులను ఆశీర్వదించిన నెల్లికంటి సత్యం

మునుగోడు మండలం చీకటిమామిడి మాజీ సర్పంచ్ తాటికొండ సైదులు సంతోషల కుమార్తె కుమారుల నూతన పట్టు వస్త్రలంకరణ సోమవారం మండల కేంద్రంలో పిఆర్ ఆర్ ఫంక్షన్ లో జరిగిన కార్యక్రమానికి సిపిఐ నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఆయన వెంట సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, మాజీ జెడ్పిటిసి గోస్కొండ లింగయ్య, పుల్కరం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రజక వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** 50 సంవత్సరాలు దాడిన రజక వృత్తిదారులకు ప్రభుత్వం పింఛన్ ఇవ్వాలని పట్టణ రజక సంఘం నాయకులు, లాండ్రీ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రజాభవన్‌లో జరిగిన రజక వృత్తిదారుల, లాండ్రీ షాప్ అసోసియేషన్ సభ్యుల సమావేశంలో నాయకులు వి శ్రీనివాస్, పిచ్చయ్య, డి నర్సింహ్మాలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తొలిసారిగా అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రజక వృత్తిదారులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల్లో, సంక్షేమ గృహాల్లో రజక కులస్తులనే దోబిలుగా గుర్తించి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. రజకులను ఎస్‌సి కులంలో చేర్చాలని కోరారు. గత ప్రభుత్వం మాదిరిగానే రజక వృత్తిదారులకు 250 యూనిట్ల ఉచిత కరెంటు, రజక బంధు పథకం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహ్మా, తిరుపతయ్య, పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీస్ అధికారి

**ప్రజాపక్షం/మర్రిగూడ :** ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వట్టిపల్లి గ్రామస్తుడు శీను ను ఇదే గ్రామానికి చెందిన నాగోల్ లో సబ్ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తున్న తుప్పరి శ్రీనుపరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. వైద్య ఖ ర్చుల నిమిత్తము పదివేల రూపాయల ఆర్థిక సహా యం అందించారు. ఏదైనా ఇబ్బంది ఉంటే ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులు , బంధువులు, స్నేహితులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యా వ్యాపారాన్ని అరికట్టండి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మిర్యాలగూడలో ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు దోపిడిని అరికట్టాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఆయన వినతిపత్రం అందచేసి మాట్లాడారు. పట్టణంలో పుట్టగొడుగులా పుట్టుకొచ్చిన కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యార్థుల నుంచి పెద్ద మొత్తంలో ఫీజులు వసూళ్లు చేస్తున్నప్పటికీ విద్యాశాఖ ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా అధికారులు పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను చేపడ్తామన్నారు. కార్యక్రమంలో రాయించు నరసింహా, నరేష్, గంగాధర్, అజయ్, హరి, ఉపేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను పంచాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మండలంలోని తడకమళ్ల గ్రామంలో గల సర్వే నెంబర్ 719లో ఉన్న ప్రభుత్వ భూమిని తక్షణమే నిరుపేదలైన దళితులకు పంపిణీ చేయాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం ఆయన ప్రభుత్వ భూమిని పరిశీలించి మాట్లాడారు. గత ప్రభుత్వం భూములు లేని దళితులకు మూడెకరాలు ఇస్తామని చెప్పి మోసం చేశారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమైనా దళితులకు ప్రభుత్వ భూములను పంపిణి చేయాలన్నారు. లేనట్లయితే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భూములను పేదలకు పంచుతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, జిల్లా నగేష్, వెంకటయ్య, సుధాకర్, మచ్చ వెంకన్న, జిల్లా సైదులు, మచ్చ మైసయ్య, బొజ్జ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో ఉద్యోగులకు పన్ను మినహాయింపు రూ.10లక్షలకు పెంచాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో ఉద్యోగులకు పన్ను మినహాయింపు పెంచాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ కోరారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ గత పదేండ్ల నుంచి పన్ను మినహాయింపును పెంచకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులు లక్షలు నష్టపోతున్నారన్నారు. వస్తువుల ధరలు పెరగడంతో వేతనాలు పెరిగాయని, ఆ మొత్తంలో పన్ను మినహాయింపు పెంచకపోవడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకు నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ప్రస్తుత కేంద్ర బడ్జెట్‌లోనైనా మినహాయింపు పెంచి ఉద్యోగ, ఉపాధ్యాయులకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో శ్రీనునాయక్, సైదా, లాస్కర్, మక్లనాయక్ పాల్గొన్నారు.

## వేముల నరేష్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/శాలిగౌరారం:**శాలిగౌరారం మండల పరిధిలోని ఊట్కూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ గాయకుడు , సాంస్కృతిక సారథి కళాకారుడు వేముల నరేష్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు.ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి ఎంఎల్‌ఏ మందుల సామెల్ సోమవారం ఊట్కూరు గ్రామంలో వేముల నరేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌ఏ తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో కలకలం..వంటిపై పెట్రోల్ పోసుకున్న మహిళలు



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్: సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం ప్రజా వాణికి హాజరైన ముగ్గురు మహిళలు తమ వంటిపై పెట్రోల్ పోసుకోని ఆత్మహత్యయత్నంకు ప్రయ త్నించడం కల కలం రేపింది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని నడిగూడెం మండలం రాఘవ పురం గ్రామానికి చెందిన గిరిజన మహిళ మేడం అరుణ తన కుటుంబ సభ్యులతో కలిసి తమ భూమిని ఇతరులు కబ్జా చేశారని ఈ విషయమై రెవెన్యూ అధికా రుల చుట్టు తిరుగుతున్నా న్యాయం జరగటం లేదంటూ కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు హాజ రయ్యారు. దీనికి ముందే ఆమెతో పాటు మరో ఇద్దరు మహిళలు తమ వెంట తెచ్చుకున్నా పెట్రోల్‌ను వంటిపై పోసుకొని ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించారు. ఇది గమనించిన అక్కడ ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తమ తాతల పేరున మొత్తం 10 ఎకరాల భూమి ఉండగా అందులో 2.20ఎకరాల భూమి సర్వే నెంబర్ 190/24లో పహాణి ఉండగా దీని ని పక్కన ఉన్న వ్యక్తులు కబ్జా చేసి మా భూమిపైకి రాని వ్వడం లేదని వాపోయారు. తాము పొట్టకూటి కోసం ఊరు వదిలి తిరిగి వచ్చే సరికి తమ భూమి కబ్జాకు గురైందని కన్నీరుమున్నీరుగా విలపించారు. ఈ విష యమై గతంలో స్థానిక తహసీల్దార్‌ను కలిసి తమ గోడును వినిపించిన పట్టిం చుకోలేదని ఆరోపించారు. ఇదిలా ఉండగా సూ ర్యాపేట మండలం బాలెంల గ్రామానికి చెందిన అవుట నాగయ్య అనే రైతు తన భూమి ఓ వ్యక్తి బలవంతంగా లా క్కున్నారని ఆరోపిం చారు. సర్వే నెం బర్ 836లో 2.11ఎ కరాల భూమిలో బోర్డు పెట్టి తనను భూమిమీదకి రానివ్వడం లేదని వాపో యారు. ఇతను కూడా తన వెంట పురు గులమందు డబ్బాను తీసుకొని వచ్చి తాగబోతుండగా పోలీసులు అడ్డుకు న్నారు. ఇటీవల కాలంలో భూ సమ స్యలపై కలెక్టర్‌కు వినతులు అం దుతున్నాయి. బాధి తులు తరచు తమ వెంట పెట్రోల్, పురుగులమందు డబ్బాలు తీసుకరావడం, కార్యాలయంలో ఆత్మహత్య యత్నంకు ప్రయత్నించడం జరుగుతుంది.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మధ్యాహ్న భోజన కార్మికులకు పెం డింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు కోరారు. సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందచేసి వారు మాట్లాడారు. పెండిం గ్‌లో ఉన్న వేతనంతోపాటు కోడిగుడ్ల బిల్లులను విడుదల చేయా లని, కార్మికులకు కనీస వేతనం రూ.10వేలు అందించాలని, వం ట చేయడానికి గ్యాస్ సబ్సిడి అందించాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉ ద్యోగ భద్రత కల్పించాలన్నారు. అసెంబ్లీ సమావేశంలో ప్రభుత్వం తమను పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో కార్మి కులు కరీమున్నీసా, మంగా, సైదమ్మ, పద్మ పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత




**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలం పరిధిలోని అమ్మ నబోలు గ్రామం వైపు నుండి నార్కట్‌పల్లికి అక్రమంగా ఇసుకను ట్రాక్టర్ ద్వారా తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు నార్కట్‌పల్లి పోలీస్ లు పట్టణ శివారు వద్ద దొంగతనంగా ఇసుకను రవాణా చేస్తున్న ట్రాక్టర్ను పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు నార్కట్పల్లి ఎస్ ఐ అంతి రెడ్డి తెలిపారు.

## జాన్య నాయక మృతి బాధాకరం

### మాజీ ఎంఎల్ఏ రవీంద్ర కుమార్



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:**మండలంలోని బాలాజీ నగర్ తండాకు చెందిన వెంకటేశ్వర స్వామి దేవా లయ పూజారి మెగావాత్ జాన్యనాయక్ అదే విధంగా బాణాలకుంట తండాకు చెందిన రామావత్ హరిచంద్ నాయకుల మృతి బాధాకరమని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం ఆయన ఇరు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్ర గాఢ సానుభూతి తెలిపారు.ముందుగా వారి చిత్రప టాలకు పూలమాలలు వేసి నివాళీలు అర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి,మాద సుధాకర్ గౌడ్,బొడ్డుపల్లి మహేందర్,కర్నాటి రవికుమార్, కృష్ణారెడ్డి,బొడ్డుపల్లి కృష్ణ,రామవత్ రవి నాయక్,రాయనబోయిన శ్రీను, కుంటిగొర్ల వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేవిధంగా కృషి చేయాలి

### మాజీమంత్రి,ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవిధంగా అధికారులు కృషి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం నియో జకవర్గంలోని మున్సిపాలిటి, సూర్యాపేట రూరల్, చివ్వేంల మండలాలకు సంబంధించిన కళ్యాణలక్ష్మి , షాదీముబాకర్‌కు సం బంధించిన 258 చెక్కులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవా ర్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కా లను అందజేస్తామన్నారు. నియోజకవర్గంలో 258 మందికి రూ. 2,58,29,928 విలువగల చెక్కులను లబ్దిదారులకు అందజే సినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం



**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని మున్సిపల్ కమిషనర్ బి శ్రీని వాస్ అన్నారు. సోమవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో పని చేసి బదిలీపై వెళ్తున్నా ఉద్యోగు లకు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఏ ప్రాంతంలో బదిలీ అయిన అక్కడ నిబద్ధతతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. అనంతరం బది లిపై వెళ్తున్న రెవెన్యూ అధికారి జ్ఞానేశ్వరి, సీనియర్ అకౌంటెంట్ గజ్జి శ్రవణ్ కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గడుసు శివరాంరెడ్డి, సీనియర్ అసిస్టెంట్‌లు సక్కు బాయి, సంగు మాధవి, జూనియర్ అసిస్టెంట్ ఎండి గౌసుద్దీన్, సారగండ్ల శ్రీనివాస్, అజిముద్దీన్, కె లలిత, బిల్ కలెక్టర్ శాంతమ్మ, అటెండర్లు పిడమర్తి ప్రసాద్, వసంతలు బదిలీపై వెళ్లారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఈ సత్యారావు, ఎఇ సుమంత్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్, ప్రభు కుమార్, ఇండ్ల మనోజ్, బూర సతీష్ పాల్గొన్నారు.

## 29 వరకు ఆసరా ఫించన్లు పంపిణీ

### డిఆర్‌డిఒ నాగిరెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ :** జిల్లాలో ఆసరా ఫించన్ పొందుతున్న ఫించన్‌దారులు నేరుగా సంబంధిత పోస్ట ల్‌శాఖ వద్దకు వెళ్లి ప్రభుత్వం ఇస్తున్న ఫించన్‌ను పూర్తి స్థాయిలో పొందాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి తెలిపారు. జిల్లాలో వృద్ధాప్య, వితంతు, విక లాంగ, చేనేత, కల్లుగీత, ఒంటరి మహిళలు ఫించన్లు పొందుతున్నారని, ఇట్టి ఫించన్లు ఈ నెల 22 నుండి 29 వరకు పంపిణీ చేయబడుతుందని, ఫించన్‌దారులు సకాలంలో పించన్ పొందాలని కోరారు.

## ఎస్ఐ అనిల్‌కుమార్‌కు సన్మానం



**ప్రజాపక్షం/ గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరిం చిన మిరాల అనిల్‌కు మార్‌ను సోమవారం గూడు అబ్బాస్, బత్తిని భాస్కర్‌గౌడ్, గూడ తనెస్‌గౌడ్‌లు మార్యద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్‌కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్టాన్ని అతిక్రమించి వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసు కోవడం జరుగుతుందని అన్నారు.

## పిహెచ్ డి, డిగ్రీ ఫలితాలు విడుదల



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం వద్ద గల మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం లో జూన్ 15న నిర్వహించిన పీహెచ్డీ ప్రవేశ పరీక్ష ఫలితాలను విడు దల చేశారు. విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య నవీన్ మెటల్ రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి , క ంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా జి ఉపేందర్ రెడ్డి, డైరె క్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి లతో ఈ ఫలితాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫలితాల వివరాలను ఎంజియు వెబ్ సై ట్ లో అందుబాటులో ఉంచినట్లు , ప్రవేశాల ఇంట ర్వ్యూల షెడ్యూల్ను వారం రోజుల్లో విడుదల చేయను న్నట్లు డైరెక్టర్ ఆచార్య ఆకుల రవి తెలిపారు. కాగా ఎం జి యు పరిధిలో నిర్వహించిన డిగ్రీ ఫలితాలను సైతం విడుదల చేయాగా, 8118 మంది విద్యార్థులకు కాను 3,493 మంది, 43 మంది ఉత్తీర్ణత సాధించిన ట్లు డిగ్రీ పూర్తి చేసినట్లు కంట్రోలర్ తెలిపారు. మొదటి సెమిస్టర్ లో 37.47 రెండవ సెమిస్టర్ లో 35.65 మూడవసెమిస్టర్‌లో40.69నాల్గవ సెమిస్టర్‌లో 41.61శాతం అయిదవసెమిస్టర్‌లో 44.8 ఆరవ సెమి స్టర్ లో 45.68 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు కంట్రోలర్ జి ఉపేందర్ రెడ్డి తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** ప్రభుత్వ అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా వాగుల నుండి ఇసుకను తరలించినట్లయితే వారిపై చర్యలు తప్పవని కొండమల్లే పల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి అన్నారు. సోమవారం విశ్వసనీయ సమాచారం ప్రకారం గ్రామ శివారులోని జేబి కాలనీలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమం గా ఇసుక లోడుతో వెలుతున్న ట్రాక్టర్‌ను సిబ్బందితో కలిసి పట్టుకొని ట్రాక్టర్ యజమాని రమావత్ లాలుపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** సీజనల్ వ్యాదులు ప్రబలకుం డా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్ అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో ఏఎన్ఎం, ఆశా వర్కర్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో దోమల నివారణ చర్యలు చేపట్టా



మని ఆయన తెలిపారు. పట్టణంలో పారిశుద్ధ్య కార్యక్రమా లను ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. దోమల నివారణకు ఫాగింగ్, మురుగు గుంతల్లో ఆయిల్ బాల్స్ వేయడం జరుగుతుందన్నారు. అతి సార, డెంగ్యూ, ఇతర జ్వరాల బారిన ప్రజలు పడినట్లయితే వెంటనే వైద్య సహాయం అందించాలన్నారు. సమావేశంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు నిపుణ, సంజయ్, సీహెచ్‌వో ప్రభాకర్, విద్యుత్ ఏఈ వెంకట్‌రెడ్డి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, మెప్మా టీఎంసీ బక్కయ్య, సీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాల యజమాన్యంపై చీటింగ్ కేసు నమోదు చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** నల్లగొండ జిల్లా కేంద్రంలోకృష్ణవేణి పాఠశాల యజమాన్యం పైన చీటింగ్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బిసి విద్యార్థి సంఘం , ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి టూటౌన్ ఎస్ఐ నాగరాజుకి పిర్యాదు చేయడం జరిగిందని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో విద్యానగర్‌లో ఉన్న కృష్ణవేణి టాలెంట్ హైస్కూల్ అర్థాంతరంగా మూసి వేయడానికి ప్రయత్నం చేస్తున్నారని తల్లిదండ్రులు ఆందోళన చేస్తుంటే విద్యార్థి సంఘాలు వారికి మద్దతు తెలపడం జరిగింది కృష్ణవేణి హై స్కూల్ నడిపిస్తే మాకు నష్టాలు జరుగుతున్నాయని చెప్పి మేము ఇప్పుడు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ని బంద్ చేస్తున్నామన్నారు. విద్యార్థులు వేరే స్కూల్ కు వెళ్లాలని అక్కడ ఉన్నటువంటి సిబ్బంది తెలిపారు.దీంతో ఆగ్రహించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని పాఠశాలలను ఇక్కడనే నడిపించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, బిసి రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్ గౌడ్, ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ కుంచం కావ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కో కన్వీనర్ స్పందన, బి సి విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోంపలి రామాణ గౌడ్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ జెండా పేద ప్రజల అండా : పల్లా నర్సింహారెడ్డి



**ప్రజాపక్షం/దేవరకొండ :** పేద ప్రజలకు సిపిఐ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ప్రజల పక్షాన ఎర్ర జెండా ఎప్పుడు ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని తెలుగుపల్లి గ్రామశాఖ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బొడ్డుపల్లి అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, శాఖ కార్యదర్శి జల్లెల లింగమయ్య, సహాయ కార్యదర్శి గ్యారవెంకటేష్, శాఖసభ్యులు వెంకటయ్య, రామకృష్ణ, అనిల్, సాయిలు, బక్కమ్మ పాల్గొన్నారు.

## లంబాడీల ఐక్యవేదిక (లైవ్) జిల్లా ఇంచార్జీగా తిరుపతినాయక్



**ప్రజాపక్షం/డిండి :** డిండి మండలంలోని ప్రతాప్‌నగర్ గ్రామానికి చెందిన జర్పుల తిరుపతినాయక్ లంబాడిల ఐక్య వేదిక నల్గొండ జిల్లా ఇంచార్జీగా నియమితులయ్యారు. నియోజకవర్గ ఇంచార్జీగా పనిచేస్తున్న తిరుపతినాయక్ జాతీ కోసం పనిచేస్తున్నందున రాష్ట్ర సమన్వయ కర్త గుగులోతు రమేష్, రాష్ట్ర అధ్యక్షులు డా. రాజ్‌కుమార్‌లు తిరుపతి నాయక్‌పై నమ్మకంతో జిల్లా ఇంచార్జీగా నియమించారు. ఎన్నికైన తిరుపతినాయక్ మాట్లాడుతూ లంబాడిల ఐక్యత కోసం జాతి అభ్యున్నతి కోసం పని చేయనున్నట్లు తిరుపతినాయక్ తెలిపారు. జిల్లా ఇంచార్జీగా నియమించిన రాష్ట్ర కమిటికి తిరుపతి నాయక్ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజావాణికి 9 దరఖాస్తులు

**ప్రజాపక్షం/మర్రిగూడ :** సోమవారం జరిగిన ప్రజావాణి ఈ క్రమంలో 9 దరఖాస్తులు మాత్రమే వచ్చాయని ఇందులో 6 రెవిన్యూ, పంచాయతీరాజ్ ఒక్కటి, విద్యుత్ శాఖ ఒకటి, వ్యవసాయ శాఖ ఒక్కటి, మొత్తము 9దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో సి మున్నయ్య తదితరులు తెలిపారు.

## దొంగలించిన ట్రాక్టర్‌ను పట్టుకున్న పోలీసులు



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :**ఎనుగులదోరి గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్‌ను ఈ నెల 9న దొంగలించిన దుండగులను నార్కట్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్ మాట్లాడుతూ భువనగిరి జిల్లా కు చెందిన ఇద్దరు, నల్లగొండ జిల్లాకు చెందిన ఒక్కరు కాగా ఈ ముగ్గురు కలిసి నార్కట్ పల్లి మండలానికి చెందిన ఏనుగులదొరి గ్రామంలో గ్రామ పంచాయితికి చెందిన ట్రాక్టర్ నెంబర్ టీఎస్ 05 యూ ఈ 1157, ట్రాలి నెంటీ ఎస్ 05యు ఈ 4801ని దొంగతనం చేశారు. వీరిలో పల్లెర్ల మహేశ్,కదరి వెంకటేష్, పల్లెర్ల కరు ణాకర్‌లు ట్రాక్టర్లని జులై 9 వ తారీఖున ఏనుగులదొరిలోని గ్రామ పంచాయితీ ట్రా క్టర్‌ని దొంగతనం చేశారు.గోపాలై పల్లి గ్రామ శివా రులో ఉన్న కంపచెట్లల్లో ట్రాక్టర్‌ను దాచి పెట్టి, ట్రాక్టర్‌కి రంగులు వేసి గుర్తుపట్టకుండా చేసినట్లు తెలిపారు. ట్రాక్టర్‌ను కంప చెట్లనే ఉంచి, కొనేవాళ్లు దొరికిన తర్వాత, ధర కుదిరిన తర్వాత, ట్రాక్టర్ను తీసుకువెళ్లి అ మ్ముదామనుకొని, ముగ్గురం కలిసి మహేశ్ కారులో బోడుప్పల్‌కు వెళ్లారు. 22 తేదీన ఈ ముగ్గురు మహేశ్ కారులో హైదరాబాద్ నుండి బయలుదేరి వస్తుండగా ఉదయం 6 గంటల సమయంలో నార్కపల్లిలోని మునుగోడు ఫ్లైఓవర్ వద్ద, నార్కట్‌పల్లి పోలీసు లు వారిని అను మానంతో పట్టుకున్నారు. వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి .2 లక్షల 40 వేల నగదు, దొంగతనం చేయబడిన ట్రాక్టర్, కారును, కారులో ఒక పెద్ద డీజిల్ క్యాన్, మోటో స్మార్ట్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పి కె.శివరాం రెడ్డి, సిపి ఏఎన్ నాగరాజు, నార్కెట్ పల్లి ఎస్ఐ ఎన్. అంతిరెడ్డి, సిబ్బంది కానిస్టేబుల్‌లను జిల్లా ఎస్పి అభినందించారు.

## బిసిలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ఎన్నికల ముందు బిసిలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం బిసి డిక్లరేషన్ వెంటనే చేపట్టి బిసిలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.సి. డిక్లరే షన్‌ను వెను కబడిన కులాలకు ఉపాధి అన్ని రంగాలలో 23 శాంతం నుండి 42 శాతం రిజర్వేషన్లు అవకాశాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికి మేము అధికారంలోకి 8నెలలు గడు స్తున్న అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జి ఆకారపు రమేష్ , ఏరుకొండ హరి, తీరందాసు కనకయ్య, వీరెల్లి చంద్రశేఖర్,పోతేపాక సాంబయ్య, పెరిక మునికుమార్, గడ్డం మహేష్, తిరుమల మహేష్, ఆవుల మధు పాల్గొన్నారు.

## వనమహోత్సవం నిర్దేశించిన లక్ష్యాలన్నింటిని పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ:**వనమహోత్సవం కింద ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలన్నింటిని ఈ నెలాఖరులకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమావేశంలో జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై సమీక్షించారు. మొక్కలు నాటడం తో పాటు, వాటిని సంరక్షించడం ముఖ్యమ ని కలెక్టర్ అన్నారు. ఆయా సంస్థలు, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటడంతో పాటు, మంచి మొక్కలు నాటాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద ఉద్యాన మొక్కల పెంపకానికి చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రజావాణిలో భాగంగా వచ్చిన ఫిర్యాదులన్నింటిని వచ్చే 15 రోజుల్లో నూటికి నూరు శాతం పరిష్కరించాలని, ఇకపై ఏ వారం ఫిర్యాదులు ఆవారమే పరిష్కరించే విధంగా అధికారుల వద్ద ఆ వారానికి సంబంధించిన పిర్యాదులు మాత్రమే ఉండాలని అన్నారు.రుణమాఫీకి సంబంధించి ఇంకా రుణమాఫీ జమకాని అకౌంట్ల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విద్య, వైద్య రంగాలపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ ఐపాస్ , టీ ప్రైడ్ కింద పరిశ్రమల ఏర్పాటు, సబ్సిడీ పై వాహనాల అనుమతికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అనుమతి ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టి.అమరావతి సేవలు వెలకట్టలేనివి

### మాజీ ఎంఎల్‌ఏ గొంగిడి సునీత



**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల మాజీ ఎంపిపి తాంద్ర అమరావతి సేవలు వెలకట్టలేనివని చిన్నవయస్సులో ఎంపిపిగా ఎన్నికై ప్రజల మన్ననలను పొందిన మాజీ ఎంపిపి తాంద్ర అమరావతి మరణం బాధాకరం అని ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ గొంగిడి సునిత, డిసిసిబి చైర్మన్ గొంగిడి మనోహార్‌రెడ్డిలు అన్నారు. సోమవారం మర్రిపడిగ గ్రామంలో మాజీ ఎంపిపి తాంద్ర అమరావతి దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పాండరి, ఎల్లంకి సోమిరెడ్డి, బాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఖలీల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, మల్లేషం, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డు ఏర్పాటు చేయాలి



**ప్రజాపక్షం/గుండాల :** మండలంలోని పెద్దపడిశాల నుండి సదరుసాపురం మధ్య కంకర రోడ్డును తొలగించి బిటి రోడ్డును ఏర్పాటు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం నిర సన వ్యక్తం చేశారు. మండల నాయకులు పోతరబోయిన సత్యానారాయణ మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన పోరుబాట సందర్భంగా ఈ కార్యక్ర మాన్ని నిర్వహించామన్నారు. 2005లో ఈ రోడ్డుపై కంప చెట్లతో నిండి ఉంటే సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంతో శ్రమదానం చేసి కంప చెట్లను తొలగించడంతో అప్పటి ప్రభుత్వం స్పందించి కంకర రోడ్డును ఏర్పాటు చేసిందని, ఇప్పుడు కంకర మొత్తం తేలి రోడ్డు అంతా గుంతల మయం అవ్వడంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కంకర రోడ్డును బిటి రోడ్డుగా మార్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో శాఖపురం లింగయ్య, ఖలీల్, పద్మ, యాదయ్య, ఉత్తరమ్మ, మల్లయ్య, లింగయ్య, అంజయ్య పాల్గొన్నారు.

## స్మిత సభర్వాల్ వికలాంగులకు క్షమాపణ చెప్పాలి

**ప్రజాపక్షం/నల్లగొండటౌన్ :** వికలాంగులను కించపరిచే విధంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ అధికారి స్మిత సభర్వాల్ పై చర్య తీసుకోవాలి వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్త వెంకన్న డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ ఇవ్వాలని ట్విట్టర్ వేదికగా ప్రశ్నించడం ఆమె అవగాహన రాహిత్యానికి నిదర్శమని విమర్శించారు. ఉద్యోగ నియామకాల్లో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్టు తీర్పులు ఉన్నాయి అనే విషయం తెలుసుకోవాలన్నారు. ప్రతిభ ఎవరి సొత్తు కాదు అని గుర్తు చేశారు. ఆమె వికలాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## బిజెపి సోషల్ మీడియా జిల్లా కో కన్వీనర్‌గా ప్రవీణ్‌చారి



**ప్రజాపక్షం/నాంపల్లి :** బిజెపి సోషల్ మీడియా జి ల్లా కోకన్వీనర్‌గా మండల పరిధిలోని దామెర గ్రా మానికి చెందిన తల్లోజు ప్రవీణ్‌చారి నియమితులయ్యారు. జిల్లా కన్వీనర్ మాధగోని నాగార్జున సోమవారం ప్రవీణ్ చారికి నియా మక పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనో హర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ నాగార్జున్‌లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

# రైతులను అన్ని విధాలుగా ఆదుకునేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## కాంగ్రెస్‌తోనే రైతులకు మేలు



**ప్రజాపక్షం/చండూరు :** రైతులను అన్ని విధాలుగా ఆదుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని , అందుకు రైతులకు ఒకే దఫాలో 2లక్షల రూపాయల రుణ మాఫీ చేస్తున్నందుకు రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ చండూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం ,పార్టీ చండూరు మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్ అన్నారు. రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా సోమవారం చండూరులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు కలిసి సిఎం రేవంత్‌రెడ్డి, ఎంఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి పాలాభిషేకం చేశారు. వారు మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా ఆదుకునే ప్రభు త్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారంగా 2లక్షల రుణమాఫీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, డాక్టర్ కోడి శ్రీనివాసులు, కౌన్సిలర్ ,కోప్షన్ సభ్యులు మంచుకొండ సంజయ్, ముజ్జు , మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేశం, కావలి ఆంజనేయులు, భూతరాజు ఆంజనేయులు, సాపిడి రాములు, భైతరాజు వేణు, బీమనపల్లి శేఖర్, భూతరాజు దశరథ, ఐతరాజు మల్లేషం, పన్నాల లిం గయ్య, గండూరి జనార్ధన్, వెంకటేశం పాల్గొన్నారు.

# డబుల్ రోడ్డు నిర్మించాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండల కేంద్రంలోని మోత్కూర్ భువనగిరి ప్రధాన మెయిన్ రోడ్ నుండి సబ్ మార్కెట్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణ చేప ట్టాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం డిమాండ్ చేశారు. సోమవారం మోత్కూర్‌లో గుతలమయంగా మారిన రోడ్డుపై సిపిఎం ఆద్వర్యంలో నిరసన తెలిపారు. మండల కేంద్రంలో డబల్ రోడ్డును ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వంలోఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం లేదని, వెంటనే స్పందించి మండల కేంద్రంలో డబల్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని సిపిఎం పార్టీమండల పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమమును సిపిఎం మండల కమిటీ సభ్యులు తుమ్మల సత్యనారాయణ రెడ్డి, గుణబోయిన స్వామి, నార్కట్పల్లి ఆగయ్య, బట్టు వీరయ్య, మధుసూదన్, ఎం. పుల్లయ్య, టి. అంజయ్య, ఆర్. సాయి, పాల్గొన్నారు.

# బిసి డిక్లరేషన్ అమలు చేయాలి



**ప్రజాపక్షం/నాంపల్లి :** బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలని నాంపల్లి మండల తహశీల్దార్ కార్యాలయంలో ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు పంగ ఈశ్వర్ ఆధ్వర్యంలో వినతి పత్రం అంజేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు దాచేపల్లి నర్సింహ్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్‌ను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఏడు నెలలు గడుస్తున్నా బిసి కులాలకు ఇచ్చిన వాగ్దానాలు ఏ ఒక్కటి నెరవేర్చ లేదని అన్నారు. బిసిలకు పెన్షన్లు ఇస్తా మని, బిసి విద్యార్థులకు రావాల్సిన రియంబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు పెండింగ్‌లో పెట్టడం జరిగిందన దీంతో బిసి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షనమే ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలని, బిసి కులవృత్తులకు కార్పొరేషన్ ద్వారా రుణాలను అందించాలని డిమాండ్ చేశారు. పానగంటి మహేష్, బిజెవైఎం మండల అధ్యక్షులు నాంపల్లి సతీష్, మండల కార్యదర్శి వల్లపు కోటేష్, బిజేవైఎం కార్యదర్శి పంగ లింగస్వామి పాల్గొన్నారు.

ఫోటో నెం: 22 సిడిఆర్ 02



**చండూరు:** ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన మాట ప్రకారంగా తెలంగాణలో బీసీ డిక్లరేషన్‌ను తక్ష ణమే అమలు చేయా లని కోరుతూ రాష్ట్ర ఓబీసీ మోర్చా పిలుపు మేరకు సోమవారం చండూరు ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే బీసీ డిక్లరేషన్ పూర్తి చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఓబీసీ మోర్చ చండూరు మండల అధ్యక్షుడు మాదగోని వెంకన్నగౌడ్, ఓబీసీమున్సిపల్ పట్టణ అధ్యక్షుడు గండూరి శ్రీకాంత్, కోమటి వీరేశం, సముద్రాల వెంకన్న, పందుల సత్యం, పడసనబోయిన శ్రీను, పిన్నింటి నరేందర్‌రెడ్డి, భూతరాజు శ్రీహరి, మాదగోని నాగార్జున, తడకమళ్ల శ్రీధర్, బొబ్బిలి శివ, బోయపల్లి సాయి ,కటకం నరేష్ పాల్గొన్నారు.

# బిసి డిక్లరేషన్ ప్రకటించాలని వినతి



**ప్రజాపక్షం/మోటకొండూరు:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరగా బిసి డిక్లరేషన్ ప్రకటించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ మోటకొండూర్ బీసీ మోర్చా మండల అధ్యక్షులు కట్కామోజు మహేష్, మండల అధ్యక్షులు తండా కృష్ణ గౌడ్‌ల ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీలకు ఇచ్చిన ఏఒక్క హామీ కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆలేటి నాగరాజు, ఉపాధ్యక్షులు మల్గ అశోక్, కోశాధికారి బాల్ద నరసింహులు, సీనియర్ నాయకులు సీసా సత్యనారా యణ, మండల సోషల్ మీడియా కన్వీనర్ శనిగారం ప్రదీప్, భూత్ అధ్యక్షులు రేగు ఉపేందర్, జంపాల నాగరాజు, నాయకులు భూమండ్ల మురళి, రేగు శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కెటిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగదు

## బీర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట:** కేటీఆర్, కేసీఆర్‌పై ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పట్ట ణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బీర్ల ఐలయ్య, ఉద్యమ నేత కేసీఆర్‌ను నిందిం చడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. నీకు ఎమ్మెల్యే హోదా వచ్చిందంటే అది కేసీఆర్ పుణ్యమేనని, రూ.కోట్లు వెచ్చించి యాదగిరిగుట్టను కేసీఆర్ అభి వృద్ధి పరిస్తే ఇప్పుడొచ్చి కోట్ల అభివృద్ధి మీ బంధువులతో చేయిస్తున్న సంగతి ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రభుత్వం వచ్చి 8 నెలలు గడుస్తున్నా గుట్టకు రూపాయి కేటాయించకపోవడం దారుణమన్నారు. స్వెక్టా వెంచర్‌లో మీరు చేసిన అక్రమాలు త్వరలో బయటకు తీస్తామని తెలిపారు. ఎంతో మంది అమాయకులు స్వెక్టా వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసి, అవి దొరకక తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, త్వరలో బాధితులతో గుట్టలో ధర్నాకు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తల్లా పోలీసులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మండల పార్టీ అధ్యక్షుడు కర్ర వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, పెరబోయిన సత్యనారాయణ, కో అప్షన్ సయ్యద్ బాబా, మిట్ట వెంకటయ్య, వార్డు అధ్యక్షుడు చిత్తర్ల బాలయ్య, అరే శ్రీదర్, కల్వకొలన్ శతీష్ భట్ట్, కన్న రాజు, తాళ్ళ రాజేశ్వర్ రెడ్డి, చిరంజీవి, నిమ్మన గోటి మల్లేష్, ఆకుల రాజశేఖర్, బిట్టు వెంకటేష్, మధుకర్, హజేజ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత



**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** మండలంలోని ఆలగడప గ్రామంలో అక్రమం గా పీడీఎస్ బియ్యం కలిగి ఉన్నారన్న నమ్మదగిన సమాచారంపై మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ డయల్ 100 డ్యూటీ సిబ్బంది గ్రామంలోని జిల్లా అన్నమ్మ ఇంటి వరండాలో పట్టాల కింద తెల్లబస్తాల్లో దాచి ఉంచిన సుమారు ఐదు క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకోని స్వాదీనం చేసుకున్నారు. డయల్ 100 సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు చేశామన్నారు. సదరు వ్యక్తి తెల్ల రేషన్‌కార్డుదారుల నుంచి తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకోవడానికి ఇంటి వరండాలో అక్రమంగా నిల్వ చేయగా స్వాదీనం చేసుకోని కేసు నమోదు చేశామన్నారు.

# విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీచరణ్ సహకారంతో సోమవారం నోట్ బుక్స్, బ్యాగ్స్ , మహనీయుల చిత్ర పటాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, కస్తూరి పౌండేషన్ సభ్యుడు పిన్నింటి నరేందర్ రెడ్డి, వీరమళ్ల కార్తీక్ గౌడ్, కొప్పు రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దోటి కిషన్ ప్రసాద్, నల్లగంటి మల్లేశం, గండూరి జనార్ధన్, ఇరిగి వెంకటేశం, ఇరిగి రామకృష్ణ పాల్గొన్నారు.

# హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/ఆత్మకూర్(యం):** బీసీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెం టనే అమలు చేయాలని రాష్ట్ర ఓబిసి మోర్చ ఇచ్చిన పిలుపుమేరకు తసిల్దార్‌కు మండల బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీహరి, బిజెపి మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా అధికార ప్రతినిధి బొబ్బలా ఇంద్రా రెడ్డి, యువ మోర్చా మండల అధ్యక్షులు పైన ప్రశాంత్, మండల కార్యదర్శి బూడిద నరసింహ, మండల యువ మోర్చా ప్రధాన కార్యదర్శి లోడి మహేష్, మండల ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మధు, బూత్ అధ్యక్షులు లోడి వెంకటయ్య, సహదేవ్, సీనియర్ నాయకులు ఆకుల సత్తయ్య పాల్గొన్నారు.

# ఉట్కూరు నరసింహాకు పరామర్శ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ఇటీవల ఎడమ చేతికి శస్త్ర చికిత్స చేయించుకోని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహను సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు సోమవారం పరా మర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారి లో సిపిఐ మండల నాయకులు బాలగోని మల్లయ్య, ఉట్కూరి భగవంతం, గంగాపురం వెంకటయ్య, పల్లె మల్లేశం, ఏనూతుల రమేష్, జగన్నాధం, కల్లెం రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత స్థానం...కూరెళ్ల విఠలాచార్య

ప్రజాపక్షం/ రామన్నపేట: విద్యతోనే ఉన్నత స్థానం లభిస్తుందని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య అన్నారు. సోమవారం హైద్రా బాద్‌కు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని వెల్లంకి గ్రా మంలోని జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థు లకు సమకూర్చిన రూ.3.50లక్షల విలువైన వస్తువు లను విఠలాచార్య చేతులమీదుగా సోమవారం పం పిణి చేసి మాట్లాడారు. ధర్మ గుణం ఎంతో గొప్పదనిత దానం చేయడం అందరికి సాధ్యం కాదని అన్నారు. ట్రస్ట్ ద్వారా వేలాది మంది అన్నార్తులకు, అభాగ్యు లకు, పేదలకు, విద్యార్థులకు, పాఠశాల అభివృద్ధికి అవసరమైన సహాయం అందించడం అభినందనీయ మన్నారు. తాను స్థాపించిన వెల్లంకి ప్రభుత్వ పాఠశా




లలో సేవలు అందించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థులు దా తల సేవలను సద్వినియోగం చేసుకోని ఉన్నత స్థానాలకు చేరుకోవాల న్నారు. అదేవిధంగా ట్రస్ట్ మేనేజర్ తుపాలకు రవి మట్లాడుతూ చదువే అన్ని ంటికి మూలమని, కష్టనష్టాలు ఎన్ని ఎదురైనా చదువు కొనసాగించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. వేలాది మంది విద్యార్థులకు అనాధ శరణాల యాల్లోని పిల్లకు తమ ట్రస్ట్ ద్వారా చదువును అందిస్తున్నా మన్నారు. ఎస్ఐ మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు దురలావట్లకు దూరంగా ఉండి క్రమ శిక్షణతో చదువు కోని మంచి స్థానాలకు చేరుకోవాలన్నారు. అనంతరం పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ విఠలాచార్యను శాలు వాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమ్మ అదర్శ పాఠశాల ఛైర్మన్ కూరెళ్ల ఉద యరాణి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు తంగళ్ల సురేందర్‌రెడ్డి, ఉపాధ్యా యులు సత్తిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, పారిజాత, ఉమామహేశ్వరి, పినారెడ్డి, రవికుమార్, జ్యోతి, స్వప్న, నర్మద, రేణుక, పాల్గొన్నారు.

## సిపిఐ భువనగిరి మండల కార్యదర్శిగా రాములు ఎన్నిక



ప్రజాపక్షం/భువనగిరి రూరల్: భారత కమ్యూ నిస్టు పార్టీ సిపిఐ భువన గిరి మండలం, పట్టణ స మితి పార్టీ సభ్యుల నిర్మా ణ జనరల్ బాడీ సమావేశంలో మండల నూతన క మిటీని సోమ వారం ఎన్నుకున్నారు. సిపిఐ భువనగిరి మం డల కార్యదర్శిగా మరిపెల్లి రాములు, సహాయ కార్యదర్శిగా ఉడత రాఘవులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యవర్గ సభ్యులను, కౌన్సిల్ సభ్యులు ఎన్నుకున్నారు.

ఫోటో 22 యాదాద్రి 12

# అభివృద్ధి పనులకు వినతి

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం): ఆత్మకూర్ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనులకై మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వినతి పత్రం అందజే శారు. ఆత్మకూర్ మెయిన్ రోడ్డు నుండి శివాలయం వరకు సెంటర్ లైటింగ్,డబుల్ రోడ్డు నిర్మాణం,నాయిబ్రహ్మణులకు(మంగలి) కమ్యూనిటీ భవనం నిర్మాణం,తిమ్మాపూర్ ఎక్స్ రోడ్డు నుండి వయా పెట్రోల్ బంక్ నుండి బొంత అంజయ్య ఇంటి వరకూ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ నుండి వయా పెద్దమ్మ తల్లి గుడి నుండి బస్ స్టాండ్ నుండి సబ్ స్టేషన్ వరకు బీటి రోడ్డు నిర్మాణం, మార్కెట్ యార్డు నుండి కా మునిగూడెం వరకు బీటీ రోడ్డు నిర్మాణం, నల్ల నర్సయ్య ఇంటి నుండి వనం భారతమ్మ ఇంటి వరకూ సీసీ రోడ్డు నిర్మాణం పనులను చేపట్టాలని కోరారు. కొండపల్లి ముత్యాలు ఇంటి నుండి రజక( సాకలి) వాడ వరకు సీసీ రోడ్డు నిర్మాణం. పిన్నింటి మోహన్



రెడ్డి ఇంటి నుండి ఎలిమినేటి యాదయ్య, పెద్దమ్మ గుడి వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టవలసిందిగా కోరగా పనులు చేపడతానని హామీ ఇచ్చారని తెలి పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యాస లక్ష్మా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేష్, పట్టణ బీసీ సెల్ అద్యక్షులు ఎలగందుల శ్రీనివాస్, ఎన్ఎస్ విఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్ కుమార్,ఎలగంధుల సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ



ప్రజాపక్షం/బొమ్మల రామారం : బొమ్మల రామారం పోలీస్ స్టేష న్ పరిధిలో గత ముడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలంతా అప్రమ త్తంగా ఉండాలని అత్య వసరమైతే తప్ప బయ టకి రావద్దని ఎస్సై రాఘవేందర్ గౌడ్ కోరారు. సోమవారం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలకు పోలీ సులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటా రని తెలియజేసారు. ఎవరైనా ఆపదలో ఉంటే స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేస్తే సహాయాన్ని అందిస్తారని తెలిపారు. ప్రజలు పోలీసు లకి సహకరించాలన్నారు. చెరువులకు, కుంటలకు దూరంగా ఉండాలని, శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండరాదని ప్రజలకు ఆయన తెలిపారు.

# మూసీవాగులో చెక్ డ్యామ్‌ల నిర్మాణం పరిశీలన



ప్రజాపక్షం/అడ్డగూడూరు: మండలంలోని మానా యికుంట పరిధిలో సోమవారం ఎమ్మెల్యే మందుల సామేలు మూసివాగులో చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ వాగులో నాలుగు చెక్ డ్యామ్‌లలు నిర్మాణానికి కృషి చేస్తానని కరువులో ఏటి బోర్లు వట్టిపోకుండా ఉంటుందని అన్నారు. మూసీ వరద ఎక్కువగా వస్తు ంది.ఆ వరద చెరువుల్లోకి మల్లించినప్పుడు మూసీవాగులో నీరు వట్టి పోయి ఈప్రాం తంలో బోర్లు పేయిల్ కావడం ఈకరు వులో చూసాను అలాంటి సమస్యలు రాకుండా అసెం బ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయాలని కోర తాన న్నారు. ఇప్పటికే బిక్కేరువాగులో చెక్ డ్యామ్‌లు పూర్తి అయ్యేదశలో ఉన్నాయి. ఇప్పటికి వర్షాభావం లేకున్నా బోర్లు పోస్తున్నాయంటే తను చెక్ డాంలను సకాలంలో పూర్తి చేయించినందుకు కాస్త భూగర్భజలాలు పెరగటానికి దోహదపడిందని అన్నారు. తొలుత కంచనపెల్లి గ్రామంలో కస్తూరిభాగాంధీ గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెడంగేతో కలసి పరిశీ లించారు. ఈపాఠశాలలో సరైన వసతులు లేవని విద్యార్థులు చెప్పినట్లు తెలిసింది. సమయపాలన పాటించట్లేదు, వంటలు మంచిగా లేవు బెడ్స్ లేవు, టాయిలెట్‌లు సరిగ్గా లేవని విద్యార్థులు చెప్పినట్లు సమాచారం స్పందించిన ఎమ్మెల్యే, కలెక్టర్ కాంట్రాక్ట ర్లను మారుస్తామని హామీ ఇచ్చారు. ఈ పలు కార్యక్ర మంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తులు

### మోటకోండూర్ ఎఓ సుజాత

ప్రజాపక్షం/మోటకొండూర్ : 202425 సంవత్స రంనకు రైతు భీమా దరఖాస్తులు తీసుకుంటున్నట్లు జూన్ 28 వరకు డిజిటల్ సంతకం అయిన పట్టా దారు రైతులు అందరూ కూడ రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని మోటకొండూరు వ్యవసాయాదికారి సుబ్బురు సుజాత తెలిపారు. పట్టాదారు పాస్‌బుక్ వచ్చి ఇప్పటివరకు రైతు బీమా చేసుకోని రైతులం దరు కూడా దరఖాస్తు చేసుకోవాలని, రైతు బీమాకు పట్టాదారు పాస్ బుక్, ఆదార్ కార్డు, నామినీ ఆదార్ కార్డు జిరాక్స్‌లు అప్లికేషన్ ఫారంకు జత చేసి స్వయంగా దరఖాస్తుదారుడే వ్యవసాయ శాఖ అధి కారులకు ఇవ్వాలని తెలిపారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలి

### విద్యార్థులతో రాస్తారోకో

ప్రజాపక్షం/భువనగిరి: విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న 7000 కోట్ల స్కాలర్‌షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని బీసీ విద్యార్థి సం ఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి సంఘం ఆధ్వ ర్యంలో సోమవారంవేలాదిమంది విద్యార్థులు బాయ్స్ ప్ర భుత్వ కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వ హించిన అనంతరం రాస్తారోకో చేశారు. ఈ సంద ర్భంగా రాం దేవ్ మాట్లాడుతూ ప్రభుత్వం 100 రోజు ల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తా మన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో కొఠారి కమిషన్ ఆధారంగా విద్యారంగానికి 20 శాతం నిధులు కేటా యించాలని, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. మెగా డిఎస్సి 25వేల ఉద్యోగాలు ఇవ్వాలి, ఆర్థికంగా విద్యా పరం



గా ఎస్సీ,ఎస్టీ, బీసీలు ఎదగకుండా కుట్ర చేస్తున్నార న్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయి లను విడుదల చేయాలి, పెంచిన ఫీజులన్నీ ప్రభు త్వమే భరించాలన్నారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భ ర్తీ చేయాలి, జనాభా ధామాషా ప్రకారంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని చెప్పారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం, మణికంఠ గౌడ్, వట్టెం మధు, నితీష్ కుమార్, నుచు మహేష్, నవీన్, సిద్ధు, ఆకాష్, సతీష్, రమేష్, శ్రీకాంత్ మనోజ్, ఓం ప్రకాష్, బింగి దీపక్, రమాదేవి, మానస, సుప్రియ పాల్గొన్నారు.

## బిసి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి: కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో కామారెడ్డి సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని పట్టణ బిజెపి ఓబిసి మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రకటిం చిన హామీలలో భాగ ంగా బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా సోమవారం పట్టణ బిజెపి ఓబీసీ అధ్యక్షులు గంగా పురం శ్రవణ్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లను కోరుతూ తాహసిల్దారు శ్రీకాంత్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల అధ్యక్షుడు రాజు యాదవ్, టౌన్ అధ్యక్షుడు డబ్బికార్ సాహేష్, జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు గంజి బసవలింగం, సీనియర్ నాయకులు నోముల గణేష్ ,టౌన్ ప్రధాన కార్యదర్శి గొలనుకొండ ప్రభాకర్, ఎస్సీ మోర్చాజిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు వెంకటేష్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### అడిషనల్ కలెక్టర్ పి.బెన్ షాలోమ్



ప్రజాపక్షం/యాదాద్రి: ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనివ్వాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ అధికారులను ఆదేశించారు. బాదితుల దరఖాస్తులు ఎలాంటి పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించాలని సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 59 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. వాటిలో రెవెన్యూ శాఖకు చెందిన 49 దరఖాస్తులు, జిల్లా పంచాయితీ శాఖకు చెందిన 2, సాంఘిక సంక్షేమశాఖ 2, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్యా, మున్సిపాలిటీ, రవాణా, భూగర్భ ఖనిజ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజావాణిలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు జయశ్రీ, కలెక్టరేటు సూపరింటెండెంట్ పార్థసింహ్మారెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులను ఆదుకోవాలని వినతి



ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రం పద్మ శాలి చేనేత కార్మికుల సమస్యల పట్ల ప్రస్తు తం చేనేత కార్మికులు తయారుచేసిన చీరలు అమ్ముడు పోవడం లేదని చేనేత కార్మికు లకు రావలసిన పథకాల గురించి త్రిపుడు స్కీం చేనేత మిత్ర చేనేత బీమా కార్మికుల ఆర్థిక ఇబ్బందుల గురించి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పద్మశాలి చేనేత కార్మికులు వినతి పత్రం అందించారు. ఈ విషయాలపై ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజే శారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరు పల్లి లక్ష్మ య్య, పద్మశాలి యువజన సంఘం యాదాద్రి భువన గిరి జిల్లా ఉపాధ్యక్షులు విడం సాయి, కిషోర్ నేత, సింగం కృష్ణ, గుర్రం సత్యనారాయణ, గంజి అంజయ్య, దోర్నాల కృష్ణ బాబు, సింగం భాస్కర్, సంగిశెట్టి నరేష్, చేనేత సహకార సంఘం ఇన్చార్జి కుర్రం సత్యనారాయణ, పద్మశాలి చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ధరణి నుంచి సవరించి భూమిని గ్రామ కంఠానికి ఇవ్వాలని వినతి

## రెవెన్యూ రికార్డులో భూమిని ఎక్కించిన విఆర్‌ఓని సస్పెండ్ చేయాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండలం మహమ్మదాబాద్ రెవిన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 300ఎ/6లో ఎకరం రెండు గంటల భూమి ఆన్లైన్ రికార్డులో ఉన్న భూమిని సవరించాలని గ్రామస్తులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ 1988లో రాజకీయ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు అందరం కలిసి సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన రాపర్తి జంగయ్య తండ్రి శివయ్య వద్ద ప్లాట్ల కోసం కొనుగోలు చేసుకొని రిజిస్ట్రేషన్ కూడా చేయించుకున్నామని అన్నారు. పౌరపాటున ఆన్లైన్ చేయు క్రమంలో 2018 సంవత్సరంలో పనిచేసిన రేవిన్యూ అధికారి మేము ప్లాట్ల కోసం కొనుగోలు చేసిన భూమిని మా గ్రామానికి చెందిన మల్లె పెల్లి బుచ్చిరెడ్డి పేరున పట్ట మార్పిడి చేసినారు. బుచ్చి రెడ్డి పేరున పట్టా చేసినందుకు డిజిటల్ పాస్ బుక్ అతనికి వచ్చినది. ఇది నా భూమి అని గ్రామ ప్రజలను బెదిరించి పోలీస్ స్టేషన్లో కేసు పెట్టించారు. గ్రామ మాజీ సర్పంచ్ భర్త మల్లెపల్లి ప్రముఖ రెడ్డి అతనికి సహకరిస్తూ మా గ్రామ దేవాలయానికి సంబంధించిన భూమిని కూడా దౌర్జన్యం చేస్తూ బెదిరిస్తున్నారాని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోఇదే భూమిని రాపర్తి జంగయ్య చిన్నాయన కుమారులైన రాపర్తి దేవేందర్, రాపర్తి ఆంజనేయులు, రాపర్తి గోపాల్ కు విక్రయించినారు. ఈ ముగ్గురు పేర్లపై కూడా పట్టమార్పిడి జరిగినది.

ఈ భూమి విషయం పై సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి, సంబంధిత రెవెన్యూ సిబ్బందిపై చట్టారీత చర్య తీసు కోవాలని గ్రామస్తులు వినతిపత్రంలో తెలిపారు. గ్రామ కంఠానికి, దేవాలయానికి కేటాయించాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో పచ్చిపాల పాపయ్య, లక్ష్మారెడ్డి మల్లెపెల్లి భుజంగారెడ్డి, ముత్యాల అంజయ్య, గ్రామ ప్రజలు రైతులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**ప్రజాపక్షం/భువనగిరి:** భువనగిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, కమిషనర్ రామానుజుల రెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. 37 అంశాలకు గాను అన్ని అంశాలను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన కౌన్సిల్ సభ్యులు పట్టణంలో మౌలిక వసతులు కల్పించుటకు గాను సుమారు 3కోట్లతో అన్ని వార్డులలో అభివృద్ధి పనులను చేపట్టనున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌ను విమర్శిస్తే ఊరుకోం

### బిఆర్ఎస్ మండల ప్రన కార్యదర్శి ఎగ్గిడి క్రిష్ణ



**ప్రజాపక్షం/మోటకొండూరు:** మంత్రి పదవిపై మక్కువతో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నోటికి వచ్చినట్టు మాజీ మంత్రి కేటీఆర్ పై అనుచిత వాక్యలు చేయడం సరికాదని, సునీత మహేందర్ రెడ్డి పైన తప్పుడు మాటలు ఆరోపణలు చేస్తే సహించబోమని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడీ కృష్ణ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎండి బురాన్, బొట్ల శ్రీనివాస్, బొబ్బిలి బుచ్చిరెడ్డి, బోట్ల పాండు, కొంపెల్లి నరసింహా, వడ్డబోయిన శ్రీనివాస్, భూమండ్ల పరశురాం, బొట్ల ప్రశాంత్ బొట్ల మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలి

### ఎఒ పద్మ

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందుకున్న రైతులు రైతు భీమా కోసం ఆగస్టు 5 లోపు దరఖాస్తు చేసుకోవాలని బొమ్మలరామారం మండల వ్యవసాయ అధికారి పద్మ సూచించారు. సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జూన్ 28 వరకు కొత్తగా పట్టాదారి పాస్ పుస్తకం వచ్చిన 18 నుంచి 59 సంవత్సరాలు లోపు వయసు ఉన్న రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. దరఖాస్తులతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ జత చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. గతంలో రైతు బీమాలో నమోదు చేసుకొన్న రైతులు దరఖాస్తు చేసుకోవాలన్న అవసరం లేదని తెలిపారు.

## బీర్ల ఐలయ్యను విమర్శించే హక్కు సునీతకు లేదు





**ప్రజాపక్షం/మోటకొండూరు:** ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే గోంగిడి సునిత విమర్శిస్తుందని, ఐలయ్యను అనవసరంగా విమర్శిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి బాస్కరుని రఘునాధరాజు, సీనియర్ నాయకులు భూమండ్ల శ్రీనివాస్‌లు అన్నారు. వారు సోమవారం మోట కొండూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లా డుతూ రెండుసార్లు ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతకు ప్రజలు అవకాశం ఇస్తే చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి అందరికీ తెలుసని అన్నారు. కేటిఆర్‌ను ఉద్దేశ్య పూర్వకంగా అనలేదని సందర్భోచితంగా మాట్లాడిన మాటలకు సునీత అంతగా స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్ , మాజీ ఎంపిటీసీ బాల్ద రామకృష్ణ, పాల సొసైటీ అధ్యక్షులు బాల్ద సిద్ధులు, ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, గౌడ సంఘం నాయకులు లోడే మల్లేష్, రజక సంఘం నాయకులు వడ్డబోయిన జాంగిర్, యూత్ కాంగ్రెస్ నాయకులు జూకంటి మధు, పంతంగి ఉదయ్, గవ్వల సిద్దులు, భూమండ్ల మహేష్, ఇస్తారి, కొల్లూరి రంజిత్, కీర్తి విజయ్, ఎత్తిరి సాయి, పాల్గొన్నారు.

**ఆత్మకూర్(యం):** రెండుసార్లు కేసీఆర్ ఫోటోతో ఆలేరు ఎమ్మెల్యేగా గెలిచిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్యను విమర్శించే హక్కు లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అన్నారు. కాం గ్రెస్ ప్రభుత్వం పై గాని మా నాయకులపై విమర్శలు చేయడం తగదన్నారు. అధికారం లేకపోయినా నియోజకవర్గ సంక్షేమం అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న ప్రజా నాయకులు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య పట్ల అడ్డగోలుగా నోరు పడేసుకుంటే ఊరుకునే ప్రసక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కందడి అనంత రెడ్డి, ముద్దసాని సిద్దులు, జన్నాయికోడే నగేష్, తండ శ్రీశైలం గౌడ్, బాశబోయిన పాపయ్య, కందాడి దశరథ రెడ్డి, పాల్గొన్నారు.

## నక్ష బాట పేరుతో తమకు అన్యాయం

### తమకు న్యాయం చేయాలంటూ అడిషనల్ కలెక్టర్‌కు వినతి



**ప్రజాపక్షం/తుర్కపల్లి:** మండలంలోని ఇబ్రాహీంపురం గ్రామంలోని 108,109 సర్వే నెంబర్లలో ఉన్న భూమి ని కబ్జా చేశామంటూ కొందరు రైతులు మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మేము ఎలాంటి నక్ష బాటను కబ్జా చేయలేదని, తమకు అన్యాయం జరగకుండా న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తు సంబంధిత రైతులు జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందచేశారు. ఇబ్రాహింపూర్ గ్రామంలోని సర్వే నెంబరు108,109ల గుండా నక్ష బాట వంకరగా ఉన్న కారణంగా అదే సర్వే నంబర్లు అదే రైతుల పట్టా భూముల నుండి సుమారు 60 సంవత్సరాల క్రితం దత్తాయపల్లి నుండి ఇబ్రహీంపూర్ గ్రామం మీదుగా రాజపేట, ఆలేరు మండలాలకు వెళ్లే పిడబ్ల్యుడి రోడ్డును అప్పటి అధికారులు, గ్రామ పెద్దలు పట్టాదారు రైతుల అనుమతితో సరిచేసి రోడ్డును మలుపులు లేకుండా సరి సమానంగా వేయడం జరిగిందని, ఈ పీడబ్ల్యు రోడ్డుకు సంబంధించి రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని తెలిపారు. పిడబ్ల్యుడి రోడ్డులో భూమిని కోల్పోయిన బాధితులకు భూమి బదులు నక్షబాటకు సంబంధించిన భూమిని వాడుకోమని అప్పటి గ్రామ పెద్దలు చెప్పారన్నారు. పట్టా పాసు పుస్తకాలకు సరిపడా ఉన్న భూమిలోనే వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, మా పొలాల నుండి బాటను తీస్తే మేమందరం మా జీవనోపాధిని కోల్పోయే ప్రమాదం ఉందని వాపోయారు. ఈ పై విషయంపై జిల్లా అడిషనల్ కలెక్టర్ స్పందిస్తూ ఈరోజు మేము ఇచ్చిన మెమోరండాన్ని పరిశీలించి వారు క్షేత్రస్థాయిలో వచ్చి మాకు న్యాయం చేస్తారని తెలియపరిచారని తెలిపారు. కొందరు కావాలనే వారి స్వంత ప్రయోజనాలకోసం మాలాంటి రైతులను ఇబ్బందులకు గురిచేయాలని చూస్తున్నారని మం డిపడ్డారు. వినతిపత్రం ఇచ్చినవారిలో రేసోజు కనకరాజు, రేసోజుయాదగిరి, యాదగిరి, వెంకటరెడ్డి, మెండు దయాకర్ రెడ్డి, బోళ్ల ఎల్మారెడ్డి, బోళ్ల మహేందర్ రెడ్డి, బోళ్ల బాల్ రెడ్డి, బయన్నలు ఉన్నారు.

## ఇంగ్లీష్ టీచర్‌ను ఏర్పాటు చేయాలని వినతి



**ప్రజాపక్షం/మోటకొండూరు:** ముత్తిరెడ్డిగూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ విద్యార్థులకు ఆంగ్లమును బోధించే ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో గ్రామానికి ఇంగ్లీష్ టీచర్ వచ్చిన మరుసటి రోజే అనారోగ్య కారణంగా దీర్ఘ కాలిక సెలవుపై వెళ్ళినట్లు, ప్రత్యామ్నాయంగా మరో ఆంగ్ల టీచర్‌ను ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని వారు పేర్కొ న్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని జిల్లా విద్యాశాఖాధికారికి, పాఠశాలలో ఆంగ్ల టీచర్‌ను ఏర్పాటు చేసేటట్లు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు నీల పెద్దిరాజు, కొమ్ము ప్రకాష్, ఏ కనకయ్య, జి.నర్సింహ్మా, డి.సిద్ది రాములు, వెంకన్న, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/యాదాద్రి :** వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు జరిగిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై పలు సూచనలు చేశారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు కేటాయించిన 11 లక్షల 28 వేల మొక్కలకు గాను ఇప్పటి వరకు 4 లక్షల 77 వేల మొక్కలు నాటడం జరిగిందని, వర్షాలు కురుస్తున్నందున సమయం వృధా కాకుండా వెంటనే మిగతా లక్ష్యాన్ని పూర్తి చేయాలని కలెక్టరు ఆదేశించారు. అవెన్యూ ప్లాంటేషన్, కమ్యూనిటీ ప్లాంటేషన్, బ్లాక్ ప్లాంటేన్, ప్రభుత్వ సంస్థలలో మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కోసం ఉపయోగపడే విధంగా మునగ, చింతపండు, కరివేపాకు తదితర మొక్కలు నాటాలని కలెక్టరు చెప్పారు. పెద్ద మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్క బ్రతికే విధంగా సంరక్షణ చర్యలు తీసుకోవాలని, జియో ట్యాగింగ్ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎంఎ కృష్ణన్, అడిషనల్ డిఆర్‌డిఓ సురేశ్ పాల్గొన్నారు.

## ఒకే దఫాలో రెండు లక్షలు మాఫీ చేయాలి

**ప్రజాపక్ష/మునుగోడు :** కొర్రీలు పెట్టకుండా రైతులకు ఒకే దాఫాలో రెండు లక్షల రుణమాఫీ చేయాలని కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మునుగోడు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే పని చేస్తామని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చే స్తామని చెప్పి లక్షలోపు రుణమాఫీ చేసి రైతులను మోసం చేశారని మండిపడ్డా రు. రెండు లక్షల రుణ మాఫీ చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు పెట్టుబడి సాయంగా రైతు భరోస నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. బిఆర్ఎస్ నాయకులు మారగోని అంజయ్య, పోలగొని సైదులు, ఈద శరత్ బాబు, ఎడవల్లి సురేష్ కుమార్, ఐతగోని విజయ్,బండారి శ్రీను,పందుల సురేష్, భీమనపల్లి సురేందర్, జిల్లా సుఖేందర్, తదితరులు పాల్గొన్నారు.